TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక: 45 ఆదివారం, మే 26, 2024 కంప్లిమెంటరీ కాపీ పేజీలు : 4

ముస్లిం ఓట్ల కోసం ఇండియా కూటమి

## బానిసత్వం

బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ



2లో..

6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు

## ఆరోవిడత ఎన్నికల పోలింగ్

మొత్తం ని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్

ఓటేసిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సహా పలవురు ప్రముఖులు



2లో..

నియంతృత్వం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి

## వ్యతిరేకంగా ఓటు వేశా

- అరవింద్ కేజ్రీవాల్



2లో..


## ఇండియా బ్లాక్ గెలుస్తుంది : ప్రియాంక



2లో..

## వర్షాకాలంలో అప్రమత్తం

ముందస్తు చర్యలపై ఉన్నతాధికారులతో సీయం రేవంత్ సమీక్ష



2లో..



2లో..

ప్రభుత్వ ఉద్యోగాల్లో

## 95 శాతం

స్థానికులకే.. ఆ ఘనత కేసీఆర్‌దే : కేటీఆర్

## తెలంగాణలో రాయలసీమ ఫ్యాక్షనిజం..: ఆర్ఎస్ ప్రవీణ్

హైదరాబాద్,మే,25:

బీఆర్ఎస్ నేత, నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో రాయలసీమ ఫ్యాక్షనిజం నడుస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. పది రోజుల క్రితం రాష్ట్ర డీజీపీని కలిసి పరిస్థితి వివరించామని తెలిపారు. శ్రీధర్ రెడ్డి కేసులో ఇప్పటివరకు ఒక్కరిని కూడా అదుపులోకి తీసుకోలేదు అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మనుషులే హత్య చేశారని తల్లిదండ్రులు చెప్పారు. నిందితులను ఎక్కడ దాచారో జూపల్లి చెప్పాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనిపై సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించాలని కోరారు. కొల్లాపూర్‌ను కల్లోల ప్రాంతంగా ప్రకటించాలని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి జూపల్లి ఒక హార్డ్ కోర్ ఫ్యాక్షనిస్ట్ అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసులో మంత్రి జూపల్లి ప్రమేయం లేకపోతే సిట్ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని అడిగారు.



## ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రచారం

హైదరాబాద్,మే,25:

ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారానికి తెరపడింది. ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీగా సాగిన ప్రచారం సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఈనెల 27న పోలింగ్ జరగనుంది.. పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు జిల్లాల్లో మొత్తం 600 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ కుమార్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీలో ఉన్నారు.



అన్ని మెడికల్ సీట్లు

## ఇక్కడ బిడ్డలకే...

### రేవంత్‌కు హరీశ్ రావు సూచన

హైదరాబాద్,మే,25:

తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ వైద్యారోగ్య శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జూన్ మూడో వారంలో అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథా రిటీ కోటా కింద 1, 900 సీట్లు ఉన్నాయి.

ఇందు లో 15 శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు అని హరీశ్‌రావు వెల్లడించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లకు తెలంగాణ తో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు.

ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15 శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని



నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం,అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసిందని హరీశ్‌రావు తెలిపారు.

## గన్ పౌడర్ కంపెనీలో పేలుడు

### 17 మంది మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బెమెతారా ప్రాంతంలో గన్ పౌడర్ కంపెనీలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. బెర్లా బ్లాక్ లోని బోర్సి గ్రామ శివారులో గన్ పౌడర్ కంపెనీలో పేలుడు సంభవించడంతో 17 మంది మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.





# ముస్లిం ఓట్ల కోసం ఇండియా కూటమి బానిసత్వం

## బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్, ఆర్జేడీ, ఇండియా కూటమిలోని పలు పార్టీలను టార్గెట్ చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ మరోసారి ఫైర్ అయ్యారు. ఈ రోజు బీహార్ ఎన్నికల ప్రచారంలో పా ల్గొన్న ఆయన ఇండియా కూటమిపై విరుచుకుపడ్డారు. ముస్లిం ఓట్ల కోసం ఇండియా కూటమి బానిసత్వం చేస్తుందని ఆరోపించారు. ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను దోచుకునే ప్రయత్నాలను అడ్డుకుంటానని ఆయన అన్నారు. పాటలీపుత్ర లోక్ సభ స్థానంలో ఆయన బీజేపీ అభ్యర్థి తరుపున ప్రచారం చేశారు. బీహార్‌లోని మైనారిటీ సంస్థల్లో ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ వర్గాలు కోటాలను కోల్పోవడానికి ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలను నిందించారు. "సామాజిక న్యాయం కోసం దిశానిర్దేశం చేసే భూమి బీహార్. ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ హక్కులను దోచుకోవ డానికి, వాటిని ముస్లింలకు మళ్లించడానికి ఇండియా కూటమి ప్లాన్ చేస్తోంది. వారు బానిసలుగా ఉండీ తమ ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకుంటున్నారు. నేను దానిని భగ్నం చేస్తాను" అని ప్రధాని అన్నారు. ప్రతిపక్ష కూటమి "ఓట్ జిహాద్" మునిగితేలుతుందని విమర్శించారు. ముస్లింలను ఓబీసీలో చేర్చలనే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయాన్ని కలకత్తా హైకోర్టు కొట్టేసిన ఉత్తర్వులను ప్రధాని ప్రస్తావించారు. చాలా మందికి రాముడితో గొడవ ఉందని, వారు రామ్ కృపాల్ పేరు కూడా విస్మరించవచ్చు అని బీజేపీ ఎంపీ పేరును ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. జూన్ 4 తర్వాత లడ్డూలు సిద్ధం చేసుకోవాలని, ఇది మీ ఎం పీని ఎన్నుకన్నందుకు మాత్రమే కాదని



మీ పీఎంకోసమని ఆయన అన్నారు. ఎల్ఈడీ బల్బుల యుగంలో బీహార్ మొత్తాన్ని చీకట్లో ఉంచి తమ ఇంటిని మాత్రమే వెలిగించే లాంతరుతో తిరుగుతున్నారని ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను పేరు ప్రస్తావించకుండా ప్రధాని మోదీ ఎగతాళి చేశారు. లాలూప్రసాద్‌యాదవ్ పెద్ద కూతురు మిసా భారతి పాటలీపుత్ర నుంచి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్సీపీ,సమాజ్ వాదీ పార్టీలు కుటుంబ పార్టీలని విమర్శించారు. మెరుగైన విద్యుత్ సరఫరాతో పాటు మరిన్ని పక్కా గృహాలతో బీహార్‌లో వేగంగా అభివృద్ధి చెందుతుందని, రాబోయే ఐదేళ్లపాటు తాను అధికారంలో ఉంటానని ప్రధాని ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఆరోవిడత ఎన్నికల పోలింగ్

## 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు





మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ,మే25: లోక్‌సభ ఎన్నికలకు ఆరో విడత పోలింగ్ శనివారం ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో ఓ టర్లు మెల్లగా క్యూలకు చేరారు. దీంతో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తుతున్నారు. దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ చేపట్టారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్ర 5 గంటల వరకు కొనసాగనుంది. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. ఉదయం పోలింగ్ ప్రారంభానికి ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరారు. సామాన్య ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు సైతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన భార్య సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు. తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, బిజెపి లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తన భార్య సుదేశ్ ధన్‌ఖర్‌తో కలిసి ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా ఓటువేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ, ప్రియాంక పిల్లలు రైహాన్ రాజీవ్ వాద్రా, మిరయా వాద్రా, ఢిల్లీ మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ ఢిల్లీలో ఓటు వేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. గవర్నర్ రాధాకృష్ణన్ క్యూలైన్‌లో వచ్చి ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ తాను ఓటు వేసి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకున్నాను. ప్రతి పౌరుడు కూడా విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు, దేశానికి ప్రజాస్వామ్య కర్తవ్యం కూడా అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. జార్ఖండ్‌లోని 4 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆరో విడతలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆరో విడతలో ఉదయం 9 గం. వరకు 10.82 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ ముగిసిపోగా ఇప్పుడు ఆరో విడత పోలింగ్ జరుగుతోంది. జూన్ 1న జరిగే చివరి విడతతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పక్రియ ముగియనుంది. జూన్ 4న ఒకేసారి ఓట్లను లెక్కించి ఫలితాలు విడుదల చేయనున్నారు. ఆరో విడత పోలింగ్ జరగనున్న రాష్ట్రాలజాబితాలో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలు ఉన్నాయి. బీహార్‌లో 8, హరియాణాలో 10, జమ్ముకశ్మీర్లో 1, జార్ఖండ్‌లో 4, ఢిల్లీలో 7,ఒడిశాలో 6, యూపీలో 14, బెంగాల్లో 8 స్థానాల్లో పోలింగ్ జరగనుంది.

# ఇండియా బ్లాక్ గెలుస్తుంది: ప్రియాంక

మొదటి పేజీ తరువాయి

దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం పెద్ద సమస్యలుగా ఉన్నాయని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ గెలుస్తుందని అన్నారు. పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్నాయన్నారు. నేటి ఉదయం ప్రియాంక గాంధీ తన ఓటును వినియోగించుకున్న ప్పుడు ఈ విషయాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఆమ్ ఆద్మీ పార్టీకి, అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ వారు కాంగ్రెస్ కు ఓటేయడంపై మాట్లాడుతూ "మా మధ్య భేదాలను మేము పక్కకు పెట్టేశాం. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షిం చేందుకు ఒకొరికొకరం సహకరిస్తూ ఓటేకుంటున్నాం. అందుకు నేను గర్విస్తు న్నాను" అన్నారు.

"బిజెపి నాయకులు ధరలపెరుగుదల, నిరుద్యోగ సమస్య తప్ప అన్ని విషయాలపై మాట్లాడుతున్నారు.ప్రజలు విసిగిపోయారు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ అన్నారు. ప్రియాంక గాంధీతో



పాటు ఆమె భర్త రాబర్ట్ వాద్రా, కూతురు మిరయా వాద్రా, కుమారుడు రైహాన్ వాద్రా కూడా తమ ఓటు వినియోగించుకున్నారు.

## నియంతృత్వం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి

# వ్యతిరేకంగా ఓటు వేశా

### - అరవింద్ కేజ్రీవాల్



మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,మే,25:** ఆరో దశ పోలింగ్ శనివారం జరుగుతోంది. ఈ సందర్భంగా ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చాందినీ చౌక్ లోక్‌సభ నియోజకవర్గంలో సివిల్ లైన్స్ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'నా తండ్రి, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చి ఓటు వేశాను. అనారోగ్యం కారణంగా మా అమ్మ పోలింగ్ కేం ద్రానికి రాలేకపోయారు. నేను నియంతృత్వానికి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఓటు వేశాను. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి'

అని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కూడా ట్వీట్ చేశారు. కాగా, నేడు దేశం లోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజవర్గాల్లో పోలింగ్ జరుగుతున్నది. ఈ దశలో మొత్తం

889 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక ఢిల్లీలో ఏడు లోక్‌సభ నియోజకవ ర్గాలకు పోలింగ్ జరుగుతోంది. 'ఇండియా' బ్లాక్ పార్టీల పొత్తులో భాగంగా ఆమ్‌ఆద్మీ పార్టీ 4,కాంగ్రెస్ మూడు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. కేజ్రీవాల్ ఓటు వేసిన నియోజకవర్గంలో ఇండియా బ్లాక్ అభ్యర్థిగా జెపి అగర్వాల్ పోటీ చేస్తున్నారు. తన ప్రత్యర్థిగా బిజెపి నుంచి ప్రవీణ్ ఖండేల్వాల్ బరిలో నిలిచారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో 95 శాతం స్థానికులకే..

# ఆ ఘనత కేసీఆర్‌దే : కేటీఆర్



మొదటి పేజీ తరువాయి

పదేళ్లలో కేసీఆర్ హయాంలో జరిగిన ఉపాధి కల్పన తప్ప కాంగ్రెస్ హయాంలో కొత్తగా ఒరి గిందేమీ లేదని భారాస కార్యనిర్వాహక అధ్య క్షుడు కేటీఆర్ అన్నారు. 95 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు స్థానిక యువతకు మాత్రమే ఇస్తున్న రాష్ట్రాలు దేశంలో తెలంగాణ తప్ప వేరే ఏవైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు.

అటెండర్ మొదలు గ్రూప్-1 ఉద్యోగాల వరకు 95శాతం స్థానికులకే సాధించిన ఘనత కేసీఆర్‌ది మాత్రమే అన్న ఆయన.. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2,32,308 ఉద్యోగాల భర్తీకి అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

విశ్వవి ద్యాలయాలకు ఉమ్మడి నియామక బోర్డుతలపె డితే అప్పటి గవర్నర్ అడ్డుప డ్డారని గుర్తు చేశారు. 30వేల ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని , కేసీఆర్ చేపట్టిన ఉద్యోగాలను కూడా తన ఖా తాలో వేసుకోవడం రేవంత్‌రెడ్డి రాజకీయ దివాళాకోరుతనంగా అభివర్ణించారు.

# వర్షాకాలంలో అప్రమత్తం



మొదటి పేజీ తరువాయి

తుపాన్, వాయుగుండం, అల్పపీడనాలు ఏర్పడటం వల్ల ఈ సారి ముందే వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రుతు పవనాలు కూ డా ముందుగానే రావడంతో వానలు ముం దే పడనున్నాయి. చినుకు పడితే హైదరాబాద్ నగరం చిత్తడి అవుతుందనే సంగతి తెలిసిందే.

ఈ సారి అలా కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం చెబు తోంది. వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాడు సమీక్ష చేశారు.వర్షాకాలంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై కమాండ్ కంట్రోల్ సెంట ర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వ హించారు.

సమీక్షలో పోలీసు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. వానాకాలం వస్తోన్న క్రమంలో సిటీలో ఇబ్బంది ఎదుర్కొనే ప్రాంతా ల గురించి చర్చించారు. లోతట్టు ప్రాం తాలు ఉన్న చోట ఎలాంటి చర్యలు తీసుకోవాలి..? జనం ఇబ్బంది పడకుండా ఉండాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసి నట్టు తెలుస్తోంది.

విద్యుత్, వాతావరణ శాఖ అధికారుల నుంచి పలు ప్రతిపాదనలను తీసుకున్నట్టు సమాచారం. సలహాలు, సూచనలు తీసుకొని, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# పునాదుల్లోనే రంగనాయకసాగర్ పర్యాటకం



సిద్దిపేట : అంచెలంచెలుగా ఎదిగిన సిద్దిపేట అభివృద్ధికి గ్రహణం పట్టింది. ఆరునెలలుగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అభి వృద్ధిలో రాష్ట్రానికి, దేశానికి ఒకప్పుడు దిక్సూచిగా మారిన సిద్దిపేట నేడు వెలవెలబోతుంది. గత ప్రభుత్వహయాంలో కీలకమంత్రిగా ఉన్న హరీశ్‌రావు చొరవతో ఈ ప్రాంతానికి అనేక ప్రగతికారక కార్యక్రమాలు మంజూరయ్యాయి. కొన్ని పనులు గమ్యం చేరగా మరికొన్నింటికి బ్రేక్ పడింది. లేదంటే ఇప్పటికే వెచ్చించిన నిధులు మట్టిపాలు కాకతప్పదనే అభిప్రాయాలు నెలకొన్నాయి. పదేళ్ల ఉద్యమ సమయం, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇటు రాష్ట్రం, అటు దేశంలో మార్మోగిన ప్రాంతం సిద్దిపేట. ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్దిపేట ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన కేసీఆర్ కారణంగా ఈ ప్రాంతం నిత్యం వార్తల్లోకెక్కింది. సిద్దిపేట కేంద్రంగానే అనేక ఉద్యమ కార్యచరణలను రూపొందించారు. ఆ తర్వాత స్వరాష్ట్రం సిద్ధించగానే ఇదే ప్రాంతానికి చెందిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ పదేళ్లపాటు సిద్దిపేట చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచింది. కొత్త జిల్లాతోపాటు గోదావరి జలాలు, రైలు సౌకర్యం, కలెక్టరేట్, కమిషనరేట్, ఫారెస్టు, ఉద్యానవన యూనివర్సిటీలు, మెడికల్ కళాశాల, 1000 పడకల ఆస్పత్రి, రహదారులు, అగ్రికల్చర్ కళాశాల, ఐటీ హబ్, టూరిజం హెూటల్, అర్బన్ పార్కులు ఇలా విభిన్నమైన పనులు శరవేగంగా కొలువు దీరాయి.

# సుల్తానాబాద్ మండలంలో ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలంలో యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. మండలంలో సుల్తానాబాద్, చిన్నకలువల, కనుకుల, సుద్దాల, గర్రెపల్లిలో సహకార సంఘాలు ఉన్నా యి. ఈ ఐదు సహకార సంఘాల ద్వారా 3లక్షల 11వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ సహకార సం ఘాల ద్వారా మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సమీపంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశా రు. ప్రతీ రెండు లేదా మూడు గ్రామాలకు అనుగుణంగా దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయి వాటిని మూసివేయగా గర్రెపల్లి సొసైటీ పరిధిలో మాత్రం మరో రెండు రోజుల్లో అన్ని కేంద్రాలను మూసివేయనున్నారు.

# మానేరులో ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ కొరడా!

పెద్దపల్లి:ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానేరు నది పరీవాహక ప్రాంతాల్లో పర్యావరణ అనుమతి (ఈసీ) లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఇసుక తవ్వకాలపై జాతీయ హరిత ట్రెబ్యునల్ (ఎన్జీటీ) కొరడా ఝుళిపించింది. ఎన్జీటీ చెన్నై సౌత్ బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రకారం మానేరు నదిలో చెక్‌డ్యాంల నిర్మాణం కోసం ఇసుక పూడికతీత పనుల పేరిట తవ్వకాలు జరిపేందుకు అనుమతి ఇచ్చిన నీటిపారుదల, భూగర్భ గనుల శాఖలకు రూ. 25 కోట్ల జరిమానా విధించింది. ఈ జరిమానాను మూడు నెలల్లోగా గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు చెల్లించాలని ఆదేశించింది. మానేరులో ఇసుక తవ్వకాలను నిలిపివేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. ఈ విషయమై భూగర్భ, గనులశాఖ పెద్దపల్లి జిల్లా అధికారి శ్రీనివాస్‌తో 'ఈనాడు' మాట్లాడగా ఎన్జీటీ ఉత్తర్వులిచ్చింది వాస్తవమేనని అయితే



పూర్తిస్థాయి మార్గదర్శకాలు ఇంకా రాలేదని తెలిపారు.

## సంపాదకీయం

ఆదివారం, మే 26, 2024

# అవగాహనతోనే థైరాయిడ్ దూరం....

1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించుట జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచ థైరాయిడ్ దినం–2024 నినాదంగా "అవగాహన, నిర్ధారణ, శ్రేయస్సుకు థైరాయిడ్ ఆరోగ్య పోషణ" అనబడే అంశాన్ని తీసుకున్నారు. సీతాకోక చిలుక ఆకారంలో ఉ న్న థైరాయిడ్ వినాళ గ్రంథి మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంధిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్' అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే టి4 (థైరాక్సిన్), టి3 (ట్రై అయొడోథైరోనిన్), పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర/జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యూటరీ గ్లాండ్ స్రవించే 'థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, టియస్‌హెచ్ కారణంగా థైరాయిడ్ క్రియాశీలత ఆధారపడి ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జిమెఎట్), థైరాయిడ్ నోడ్యూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటోఇమ్యున్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి. థైరాయిడ్ గ్రంథి అతి చురుకుగా పని చేసినపుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చేమట పట్టడం, ఆందోళనలు, రుతుస్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంథి చురుకుదనం అతిగా తగ్గితే 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం, అతిగా రుతుస్రావం లాంటి వ్యాధి లక్షణాలు కలుగుతాయి. భారత దేశ జనాభాలో 42 మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉండటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టియస్‌హెచ్ ఉందని అంచనా. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4, టియస్‌హెచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సర్‌ను నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియోఆక్టివ్ అయోడిన్, రేడియోషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హూమన్ టియస్‌హెచ్ విధానాలను వాడతారు. థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్సియమ్, అయోడిన్, మెగ్నీసియం, సిలినియం, ఐరన్, విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవనశైలిని మార్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయొడైజ్డ్ ఉప్పు లాంటివి థైరాయిడ్ గ్రంథికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. పొగ/ఆల్కహాల్ త్రాగడం మానుకోవడం, పోషకాహారం తోసుకోవడం, ఒత్తిడిని జయించడం, నిద్రకు తగిన సమయాన్నివ్వడం, ఉదయ భానుడి కిరణాలు సోకేలా చూసుకోవడం, క్రమశిక్షణతో కూడిన దినచర్యను పాటించడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం లాంటి జాగ్రత్తలతో థైరాయిడ్ రుగ్మతలకు దూరంగా జీవించవచ్చు. సులభంగా నివారించగల థైరాయిడ్ రుగ్మతల పట్ల లోతైన అవగాహన కలిగి, తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ, ఆరోగ్యకర థైరాయిడ్ వినాళ గ్రంథిని నిర్మించుకుందాం, ఆరోగ్యకర భారతాన్ని నిర్మించుకుందాం. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జిమెఎట్), థైరాయిడ్ నోడ్యూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటోఇమ్యున్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోండి

### - బెజ్జంకి ఎంపీడీవో లక్ష్మప్ప

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024 2025 సంవత్సరానికి గాను , పండ్ల తోటల పెంపకం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని బెజ్జంకి ఎంపీడీవో లక్ష్మప్ప రైతాంగాన్ని కోరినారు. దీనికి గాను ఎస్సీ , ఎస్టీ చిన్న మరియు సన్నకారు రైతులు, రెండున్నర ఎకరాల లోపు, వ్యవసాయ భూమి కలిగి ఉన్న వారు, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి, బోర్ గాని, బావిగాని ఉన్నవారు మాత్రమే అర్హులని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు కోరు దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు పత్రం , పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్, ఉపాధి కార్డు జిరాక్స్ , పాన్ కార్డు జిరాక్స్ , మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను , జీ .పీ. తీర్మానాన్ని జతపరిచి, గ్రామపంచాయతీ సెక్రెటరీ కి గాని ఏఈఓ లేదా ఈజీఎస్ ఏపీవోకు సమర్పించాలని కోరినారు . వీటిలో మామిడి ,జామ, నిమ్మ దానిమ్మ సీతాఫలం మొనగా కొబ్బరి , డ్రాగన్ ఫ్రూట్ సపోటా ఆయిల్ ఫామ్, బత్తాయి అల్లనేరేడు, పండ్ల తోటలు నాటు కోవచ్చునన్నారు. తోట పెంచుకోవడానికి , గుంతలు తీయడానికి , మొక్కలు నాటడానికి, మొక్కకు ఊతకారాలు కట్టటానికి మొక్క కొనుగోలుకు, ఎరువులు వేయడానికి , నెలనెలా పర్యవేక్షణ చేయటానికి, మూడు సంవత్సరాల కాలం వరకు రైతాంగానికి డబ్బులను ఉపాధి హామీ పథకం నుండి ఇవ్వనున్నట్లు ఎంపీడీవో లక్ష్మప్ప తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

మండలం లోని గుగ్గిళ్ళ గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1991 నుండి 1998 వరకు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదివిన విద్యార్థుల, అపూర్వ సమ్మేళనం జరిగింది. అలనాటి మిత్రులతో కలిసి ఒకరినొకరు పరిచయాలు చేసుకుంటూ చిన్ననాడు చేసిన చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ శనివారం గుగ్గిళ్ళలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 26 సంవత్సరాల అనంతరం అందరూ కలిసి ఒకరినొకరు పలకరించుకొని ఆనందంగా గడిపారు . అలనాడు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు లక్కిడి రామ్ రెడ్డి, చాడగొండ ధర్మారెడ్డి , రాజు, నిమ్మ సుధాకర్ రెడ్డి , సరస్వతి లను శాలువాలతో ఘనంగా సన్మానించుకున్నారు.

## పోలీసుల అదుపులో గంజాయి విక్రయ దారులు?

### - అదుపులో నలుగురు వ్యక్తులు
### - విక్రయాలపై పోలీసుల ఉక్కుపాదం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలో గంజాయి అమ్ముతుండగా నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు సమాచారం ఉంది,ఇందులో ఒకరు బాహుపేట్ కు చెందిన వ్యక్తికాగా, ముగ్గురు వ్యక్తులు మండలానికి చెందిన వ్యక్తులుగా సమాచారం .మండలంలో ఎప్పటి నుండో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు సాగుతున్నట్లు వినికిడి. గతంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కూపి లాగితే మండలంలో చాలా మంది యువత, విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారినట్లు వెలుగులోకి వచ్చింది.అప్పటి నుండి పోలీసులు నిఘా పెట్టి గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ విక్రయాలు జరగకుండా చర్యలు చేపడుతుండగా మళ్ళీ గంజాయి అమ్ముతూ నలుగురు వ్యక్తులు పట్టుపడటం విశేషం. గంజాయి మూలాలు ఎక్కడ ఉన్నాయో పసిగట్టి విచారణ పకడ్బందీగా చేసి దోషులను కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బంగాళాఖాతంలో వాయుగండం

**హైదరాబాద్:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇవాళ వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 26 తేదీ సాయంత్రానికి అది మరింత బలపడి తుపానుగా మారుతుందని స్పష్టం చేసింది. ఈశాన్యంగా కదులుతూ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారనున్నప్పటికీ.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి ముప్పేమీ లేదని వాతావరణశాఖ స్పష్టం చేసింది. అయితే.. తెలుగు రాష్ట్రాల్లో మోస్తారు నుండి భారీ వర్షంతోపాటు.. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.వాయుగుండంగా మారనున్న బలమైన అల్పపీడనం కారణంగా.. రెండు రోజుల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో హర్షవర్ధన్ రెడ్డి ప్రచారం

### - ఎంఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మద్దతుగా ప్రచారం




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ హన్మకొండ

నల్గొండ ,ఖమ్మం , వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కు మద్దతుగా టీ పి సి సి అధికార ప్రతినిధి మరియు పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి శనివారం కాకతీయ యూనివర్సిటీ లోని ఎస్ డి ఎల్ సి క్రీడా మైదానం లో మరియు వడ్డేపల్లి ట్యాంకుబండ్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్లన్నను గెలిపిస్తే నిరుద్యోగులకు,ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. హర్షవర్ధన్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించగా మంచి స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు.ప్రచారం అనంతరం వరంగల్ లోని వేయి స్థంభాల గుడి,భద్రకాళి అమ్మవార్లను సందర్శించుకొన్నారు.

## పల్లె ప్రగతి పనులను పరిశీలించిన డిపిఓ రవీందర్




తెలంగాణ క్యాపిటల్ న్యూస్,శంకరపట్నం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. గ్రామంలోని వైకుంఠధామం, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, కంపోస్టు షెడ్డు, క్రీడా ప్రాంగణాన్ని డిపిఓ రవీందర్ పరిశీలించారు. గ్రామంలో ప్రతిరోజు తడి , పొడి చెత్తను సేకరించి కంపోస్ట్ షెడ్డు కు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎం డి బసిరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి టి. స్వప్న, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో గాలివాన విధ్వంసం

### - వైన్స్ ముందు రేకుల షెడ్డు కూలి ఒకరికి తీవ్ర గాయాలు




తెలంగాణ క్యాపిటల్, కొనరావుపేట

రోహిణి కార్తిలో రోడ్లు పగిలే ఎండలు కొడతాయని అందరికీ తెలుసు. కానీ నేడు రోహిణి కార్తె ప్రారంభంలో గాలివాన బీభత్సానికి మనుషుల తలలు పగిలాయి. కోనరావుపేట మండలం తో పాటు చందుర్తి మండలంలో సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా ఊహించిన విధంగా గాలి దుమారం సృష్టించడంతో కోనరావుపేట మండల కేంద్రంలోని వైన్స్ ముందు రేకుల షెడ్డు కూలి పాలకొండ చంద్రయ్య అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పలు గ్రామాల్లో గాలివాన విధ్వంసానికి విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకులడంతో స్థానిక ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పలుచోట్ల గాలివాన దుమారంతో విద్యుత్ సరఫర ను నిలిపివేసి అధికారులు సమీక్షిస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏవో



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ శంకరపట్నం:

మండలం లోని ఫర్టిలైజర్స్, సీడ్స్ విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి రాచకొండ శ్రీనివాస్, కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి శనివారం తనిఖీ చేశారు. మండలంలో నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కన్నాపూర్, తాడికల్ గ్రామాలలో ఏ ఈ ఓ నకిలీ విత్తనాలు కొనుగోలు చేయరాదని, ఎమ్మార్పీ దరకే కొనుగోలు చేయాలని, కుల విత్తనాలు కొనరాదని, కొనుగోలు చేశాక బిల్లు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సునంద , లక్ష్మి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల తనిఖీ

### - జాయింట్ కమిషనర్ శ్రీనివాస రావు



తెలంగాణ క్యాపిటల్, రామడుగు

రామడుగు మండలంలోని పలు అభివృద్ధి, పెండింగ్ పనులను జిల్లా జాయింట్ కమిషనర్ శ్రీనివాస రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని వెలిచాల, షా నగర్ గ్రామాల లోని కంపోస్టు షెడ్డు ను, స్మశాన వాటికలను, నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధికారులతో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న క్రీడా ప్రాంగణాలను యువకులు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రాంబాబు, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏపీఓ రాధ, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, మధు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయించి రైతులు మోసపోవద్దు

### - మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి



తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం,

రైతులు నకిలీ విత్తనాలు విక్రయించి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి రైతులను కోరారు. శనివారం మండలంలోని విత్తన షాపులను, డీసీఎంస్ మరియు సి ఎస్ సి షాపులను టాస్క్ ఫోర్స్ టీం తో ఏఓ కిరణ్ మై తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టాక్ రిజిస్టర్ పరిశీలించి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రషీద్ లు ఇవ్వాలని, లూజ్ విత్తనాలు అమ్మ కూడదని, ధృవీకరించిన విత్తనాలను సూచించిన రేట్లకు మాత్రమే రైతులకు అమ్మాలని సూచించారు. తగు సలహాలు, సూచనలు చేశారు. వానాకాలం కోసం ప్రతి ఒక్క షాపులో విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, నాణ్యమైన విత్తనాలను రైతులు ఎంచుకోవాలని, నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని వ్యవసాయ అధికారి కిరన్మాయి తెలిపారు. ఈ తనిఖిలో తిమ్మాపూర్ సిఐ స్వామి, గన్నేరువరం ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

## స్వైరోస్ విక్టరీ డే వేడుకలు



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

స్వైరస్ విక్టరీ డే సందర్భంగా బెజ్జంకి మండలంలో జిల్లా నెట్వర్క్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం, పోలీస్ స్టేషన్ , పదవ తరగతిలో అత్యున్నత ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించినారు. గత 11 సంవత్సరాల క్రితం మే 25వ తేదీన స్వైరోస్ నెట్వర్క్ ఆరంభమైనట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి బాబు తెలిపారు. బండిపెల్లి శ్రీనివాస్ కూతురు శ్రీజ, యాలాల రాజమల్లు కూతురు భువనకృతి లను సన్మానించి, డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పులేటి బాబుతో పాటు స్వైరోస్ నెట్వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బూర సురేష్ కుమార్ , చిలుముల మోహన్, మహంకాళి ఉపేందర్ , ఉప్పులేటి శ్రీనివాస్ బెజ్జంకి శ్రీనివాస్, బోనగిరి రాఘవ నవనీత్ కుమార్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ క్యాపిటల్, రామడుగు

ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం బారిన పడిన రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన ముమ్మడి భాస్కర్ తన భార్య అయిన రమ గత నెలలుగా అనారోగ్యం సమస్య ఉన్నందున వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇదే గ్రామానికి చెందిన నేచర్ యూత్ క్లబ్ సభ్యులను సంప్రదించగా క్లబ్ సభ్యులు సోషల్ మీడియా వేదికగా విరాళాలు కోరగా 83 వేల రూపాయలు వచ్చాయి. ఇందులోనుండి 45 వేల రూపాయలు వైద్య ఖర్చులు కాగా మిగిలిన 38వేల రూపాయలు శనివారం ముమ్మడి భాస్కర్ కు అందజేశారు. అలాగే భవిష్యత్తులో క్లబ్ తరఫున సహాయ సహకారాలు ఉంటాయని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నేచర్ యూత్ క్లబ్ సభ్యులకు కన్నీటితో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరశురాం గౌడ్, గౌరవ అధ్యక్షులు నేరెళ్ల అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎడవల్లి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపియే గెలుస్తుంది



న్యూఢిల్లీ: ఇటీవల ప్రశాంత్ కిశోర్, తర్వాత ఇయాన్ బ్రెమ్మర్ బిజెపి గెలుస్తుందని చెప్పాక ఇప్పుడు స్వరాజ్ ఇండియా నాయకుడు యోగేంద్ర యాదవ్ కూడా బిజెపియే గెలుస్తుందని విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ట్యాలీ 100 మార్కును టచ్ చేయొచ్చని కూడా ఆయన అన్నారు. కాగా బిజెపి 240 నుంచి 260 సీట్లను, దాని మిత్రపక్షాలు 34 నుంచి 45 సీట్లను గెలుచుకుంటాయని కూడా తెలిపారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు కావలసి ఉంటుంది. కాగా బిజెపి/ఎన్ డిఏ ప్రస్తుతం 303/323 సీట్లు ఉన్నాయి. 18 సీట్లు గెలిచిన శివసేన ఇప్పుడు ఎన్ డిఏలో లేదు. జూన్ 4న ఎవరికి ఎన్ని అనేది తేలిపోతుంది అని ప్రశాంత్ కిశోర్ ఎక్స్ లో (ఇదివరకటి ట్విట్టర్)లో పేర్కొన్నారు. బిజెపి పట్ల వ్యతిరేకత పెద్దగా లేదు కనుక బిజెపియే మెజారిటీ సాధిస్తుందని ప్రశాంత్ కిశోర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇదిలా ఉండగా ఇయాన్ బ్రెమర్ అనే అమెరికా రాజకీయ శాస్త్రజ్ఞుడు ఓ ఛానెల్ లో బిజెపి 295 నుంచి 315 సీట్లను గెలుచుకుంటుందన్నారు. బిజెపి ఈసారి తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, తెలంగాణలో కూడా సీట్లను పెంచుకోబోతోందని వినికిడి. 2019 సార్వత్రిక ఎన్నికలో కాంగ్రెస్ కేవలం 52 సీట్లే గెలిచింది.

## ఇండియా బ్లాక్ గెలుస్తుంది: ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం పెద్ద సమస్యలుగా ఉన్నాయని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ గెలుస్తుందని అన్నారు. పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్నాయన్నారు. నేటి ఉదయం ప్రియాంక గాంధీ తన ఓటును వినియోగించుకున్నప్పుడు ఈ విషయాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఆమ్ ఆద్మీ పార్టీకి, అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ వారు కాంగ్రెస్ కు ఓటేయడంపై మాట్లాడుతూ " మా మధ్య భేదాలను మేము పక్కకు పెట్టేశాం. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ఒకొరికొకరం సహకరిస్తూ ఓటేకుంటున్నాం. అందుకు నేను గర్విస్తున్నాను" అన్నారు. " బిజెపి నాయకులు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య తప్ప అన్ని విషయాలపై మాట్లాడుతున్నారు. దీనికి ప్రజలు విసిగిపోయారు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ప్రియాంక గాంధీతో పాటు ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కూతురు మిరయా వాద్రా, కుమారుడు రైహాన్ వాద్రా కూడా తమ ఓటు వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు వినియోగించుకుంటున్న మిరయా వాద్రా "ప్రజలు ముందుకొచ్చి ఓటేయాలన్నది నా సందేశం" అన్నారు.

## ఐదు దశల సంపూర్ణ పోలింగ్ వివరాలు వెల్లడి.. డేటాను మార్చడం అసాధ్యమన్న ఈసీ



న్యూఢిల్లీ: పోలింగ్ డేటాను మార్చడం అసాధ్యమని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. పోలింగ్ శాతాలపై తప్పుడు కథనాలు రూపొందిస్తున్నారని ఆరోపించింది. లోక్‌సభ ఎన్నికల ఐదు దశలకు సంబంధించిన సంపూర్ణ పోలింగ్ వివరాలు, ఓటు వేసిన వారి పూర్తి శాతాలను శనివారం విడుదల చేసింది. పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు ప్రతి బూత్‌లో పోలైన, తిరస్కరించిన ఓట్లతో సహా పోలింగ్ డేటాను విడుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రతి దశ పోలింగ్ తర్వాత డేటాను సంకలనం చేసి వెబ్‌సైట్‌లో ప్రచురించేలా ఈసీని ఆదేశించాలని ఆ పిటిషన్లలో కోరారు. ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

కాగా, పోలింగ్ ముగిసిన తర్వాత ఓటింగ్ శాతాలు పెరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై ఈసీ స్పందించింది. ఎన్నికల ప్రక్రియను దెబ్బతీసేందుకు ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. సుప్రీంకోర్టు పరిశీలనలు, తీర్పుతో ఓటింగ్ శాతం డేటా విడుదల ప్రక్రియ మరింత బలపడుతుందని పేర్కొంది. అయితే డేటా విడుదల కసరత్తు మొత్తం కూడా ఎలాంటి తేడా లేకుండా కచ్చితమైన, స్థిరమైన, ఎన్నికల చట్టాలకు అనుగుణంగా జరుగుతుందని ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రజాస్వామ్యం కోసం నిరాటంకంగా సేవ చేయాల్సిన ఉన్నతమైన బాధ్యత కమిషన్‌పై ఉందని గుర్తు చేసింది.

మరోవైపు ఏప్రిల్ 19 నుంచి ముగిసిన ఐదు దశల సంపూర్ణ పోలింగ్ వివరాలను ఈసీ శనివారం విడుదల చేసింది. ప్రతి దశలో పోలింగ్ రోజున ఉదయం 9.30 గంటల నుంచి 'ఓటర్ టర్నింగ్ యాప్' లో డేటా ఎల్లప్పుడూ 24ఐ7 అందుబాటులో ఉంటుందని తెలిపింది. ప్రతి దశలో సాయత్రం 5.30 గంటల వరకు ప్రతి రెండు గంటలకు ఒకసారి కొత్త పోలింగ్ శాతాలను పేర్కొంటామని చెప్పింది.

కాగా, ప్రతి దశ పోలింగ్ అనంతరం సాయంత్రం 7 గంటల తర్వాత నుంచి డేటాను నిరంతరం అప్‌డేట్ చేస్తామని ఈసీ తెలిపింది. పోలింగ్ రోజు అర్ధరాత్రి నాటికి, ఓటరు సంఖ్య యాప్ ద్వారా 'క్లోజ్ ఆఫ్ పోల్' డేటా శాతాన్ని ఉత్తమంగా అంచనా వేయవచ్చని వెల్లడించింది. పోలింగ్ ప్రాంతాల్లోని భూగోళ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పోలింగ్ సిబ్బంది తిరిగి చేరిన తర్వాత సంపూర్ణ పోలింగ్ శాతాలు, రీ పోలింగ్ అవసరం గురించి పూర్తి స్పష్టత వస్తుందని వివరించింది.

## గన్ పౌడర్ కంపెనీలో పేలుడు: 17 మంది మృతి





రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బెమెతారా ప్రాంతంలో గన్ పౌడర్ కంపెనీలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. బెర్లా బ్లాక్ లోని బోర్సి గ్రామ శివారులో గన్ పౌడర్ కంపెనీలో పేలుడు సంభవించడంతో 17 మంది మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని రాయ్‌పూర్ లోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అక్కడి చేరుకొని శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. రెండు అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. క్షతగాత్రులలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

## ఆరో దశలోనూ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు.. టీఎంసీ, బీజేపీ మధ్య ఘర్షణలు




కోల్‌కతా: లోక్‌సభ ఎన్నికల ఆరో దశ పోలింగ్‌లో కూడా పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలు జరిగాయి. టీఎంసీ, బీజేపీ మధ్య ఘర్షణలు కొనసాగాయి. బీజేపీ అభ్యర్థితోపాటు పలువురు సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారు. జార్‌గ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి ప్రణత్ టుడు కాన్వాయ్‌పై దాడి జరిగింది. గర్బెటాలోని పోలింగ్ బూత్ వద్ద ఓటర్లను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో బీజేపీ అభ్యర్థి ప్రణత్ టుడు ఆ పోలింగ్ బూత్ సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా కొంత మంది వ్యక్తులు బీజేపీ అభ్యర్థిపై రాళ్లు రువ్వారు. వెంటనే స్పందించిన సెక్యూరిటీ సిబ్బంది ఆయనను అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ ఘర్షణలో బీజేపీ అభ్యర్థి కారు కూడా ధ్వంసమైంది. అయితే గర్బెటాలోని పోలింగ్ బూత్ వెలుపల ఓటు వేయడానికి క్యూలో వేచి ఉన్న మహిళపై బీజేపీ అభ్యర్థి సెక్యూరిటీ సిబ్బంది దాడి చేసినట్లు టీఎంసీ ఆరోపించింది. మరోవైపు బెంగాల్‌లోని ఎనిమిది లోక్‌సభ నియోజకవర్గాల్లో హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఘటల్, కంఠిలో అధికార టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఘటల్‌లో టీఎంసీ గూండాలు ఓటింగ్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించినట్లు బీజేపీ అభ్యర్థి హిరాన్ ఛటర్జీ ఆరోపించారు.

## వాగులో కొట్టుకుపోయిన హైదరాబాద్ టూరిస్టులు.. కాపాడిన కేరళ పోలీసులు



కొట్టాయం: గూగుల్ మ్యాప్స్‌ను నమ్ముకుని ప్రయాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఒక పర్యాటకుల బృందం వాగులో కొట్టుకుపోయింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో బృందానికి చెందిన నలుగురు పర్యాటకులను కేరళ పోలీసులు కాపాడారు. దక్షిణ కేరళలోని కొట్టాయం జిల్లాలోని కురుప్పన్‌తరా సమీపంలో ఈ ఘటన జరిగింది. ఒక మహిళతోసహా నలుగురు సభ్యుల బృందం కారులో అలప్పుళ వెళుతోంది. భారీ వర్షం కారణంగా వాగు పొంగి నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో వారు ప్రవాహంలోనుంచే ముందుకు సాగారు. అయితే ఆ ప్రాంతంతో వారికి పరిచయం లేకపోవడంతో గూగుల్ మ్యాప్స్ ఆధారంగా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా వారి కారు వాగులోకి వెళ్లిపోయింది. సమీపంలోనే ఉన్న గస్తీ పోలీసులు స్థానికుల సహాయంతో వారిని వాగులో కొట్టుకుపోతున్న వారిని రక్షించారు. అయితే వారి కారు మాత్రం వాగులో పూర్తిగా మునిగిపోయింది. కారును బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని కడుతురుతి పోలీసు స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. కేరళలో ఇటువంటి ఘటనలు జరగడం కొత్తేమీ కాదు. గత ఏడాది అక్టోబర్‌లో ఇద్దరు యువ డాక్టర్లు గూగుల్స్ మ్యాప్స్ ఆధారంగా కారు నడిపి నదిలో మునిగి మరణించారు. కాగా..వర్షాకాలంలో టెక్నాలజీని నమ్ముకుని ప్రయాణించవద్దని కేరళ పోలీసులు ప్రజలను హెచ్చరించారు.

## కర్ణాటకలో గ్యాంగ్ వార్.. కార్లతో ఘర్షణ, వ్యక్తులను ఢీకొట్టి బీభత్సం



బెంగళూరు: రెండు వర్గాల మధ్య గ్యాంగ్ వార్ జరిగింది. కార్లను వేగంగా నడిపి, వ్యక్తులను తొక్కించి హింసాత్మక ఘర్షణకు పాల్పడ్డారు. కార్ల నుంచి కిందకు దిగి దాడులు చేసుకుని బీభత్సం సృష్టించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటకలోని ఉడిపి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 18న కుంజిబెట్టులోని ఉడిపి-మణిపాల్ జాతీయ రహదారిపై ఒక గ్యాంగ్‌లోని రెండు వర్గాల మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత కొంత మంది వ్యక్తులు కార్ల నుంచి బయటకు వచ్చారు. ప్రత్యర్థి ముఠా సభ్యులపై దాడులు చేశారు. ఈ ఘర్షణ సందర్భంగా రివర్స్‌లో వేగంగా వచ్చిన కారుతో ఒక వ్యక్తిని తొక్కారు. అలాగే మరికొందరిని కారుతో ఢీకొట్టారు. కాగా, కార్లతో బీభత్సం సృష్టించిన ఈ ఘర్షణపై పోలీసులు స్పందించారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఒక స్విఫ్ట్ కారు, రెండు ద్విచక్ర వాహనాలు, కత్తులు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను తర్వలో పట్టుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు కార్లతో ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపిస్తున్నారు.. కాంగ్రెస్ నాయకులపై బండి సంజయ్ ఫైర్



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విరుచుకుపడ్డారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నేతలు కుమ్మక్కయారని అన్నారు. వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కయ్యారని బండి సంజయ్ అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తనకు నమ్మకం ఉందని.. కానీ ఆయన కత్తి తీయడం లేదన్నారు. రైస్ మిల్లర్ల నుంచి ఏ నాయకుడికి ఎంత ముట్టిందో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ శాఖలో జరిగిన అక్రమాలు, అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ నష్టాల్లో ఎందుకు ఉందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు బీజేపీ చేయదని బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశాన్ని కాంగ్రెస్ నేతలు ఇంకొకరికి ఇవ్వరని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదని విమర్శించారు.

## పుణె కారు ఘటనలో టీనేజర్ తాత అరెస్ట్



పుణె: పుణెలోని పోర్సే కారు ఘటనలో తాజాగా నిందితుడి తాతను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 28 వరకు అతడికి పోలీస్ కస్టడీ విధించారు. నిందితుడి స్థానంలో తన ఇంటి డ్రైవర్‌ను ఉంచడానికి అతడి తాత బెదిరింపులు, ప్రలోభాలతో ప్రయత్నించారని ఫిర్యాదులు వచ్చాయి.